"విజయా అంటీ అంటే మీరేనా?"

క్వార్టర్ నెంబర్ 'ఎల్ బై సిక్స్' కాలింగ్ బెల్ మ్రోగగా తలుపు తీసి బయట కొచ్చిన ఓ అందమైన 34...28...32 వైట్ గోల్డ్ కలర్ ఆంటీని చూసి మొదటి చూపులోనే... ఆమె స్ట్రక్చర్‌కి పంక్చరయి పోయి వెంటనే తేరుకుని అలా అడిగాడు ఇరవై ఆరేళ్ళ బ్రహ్మచారి నందీష్.

"ఆ! ఏంటంట?" కళ్ళు పైకెగరేస్తూ అంది విజయా ఆంటీ.

"ఐతే మీకే ఫోనొచ్చింది?" చెప్పాడు నందీష్.

"ఫోనా? లోకలా ఎస్టీడీయా" క్రీగంట అతని వైపు చూస్తూ అడిగింది ఆంటీ.

"లోకల్ కాలే అట్లుంది" సందిగ్ధంగానే చెప్పాడు నందీష్. "అట్లుందా? ఇంతకీ ఫోన్ ఎక్కడుంది?" తిరిగి ప్రశ్నించింది.

"అదిగో ఎదురింట్లోనే. నేను ఎదురింటి కొచ్చిన గెస్ట్‌ను? అన్నాడు.

"ఫోన్ ఎప్పుడొస్తుంది?" అడిగింది ఆంటీ.

అర్ధంకానట్లు అర్ధంకాని ప్రశ్నవేసే సరికి అతను అయోమయంగా "ఎప్పుడు రావడమేమిటి వచ్చి ఐదు నిముషాలయింది. అవతల వ్యక్తి లైన్‌లో ఉంటానని చెప్పాడు. అతని మాటల్లో కాస్తంత విసుగు కనిపించక పోలేదు.

"సారీ! నాకిప్పుడు తీరిక లేదు" కరాఖండిగా చెప్పేసింది. విజయ ఆంటీ. ఆ మాటలకు నందీష్ కోపంగా "తీరిక లేదా? ఇటీజ్ వెరీ బ్యాడ్. అవతల వ్యక్తి లైన్‌లో ఉన్నాడన్నా వినకుండా మీరిలా జస్ట్ ఏ మ్యాటర్ ఆఫ్ ఫైవ్ మినిట్స్ కోసం కాల్ రిఫ్యూజ్ చేయడం ఇటీజ్ నాన్సెన్స్" అన్నాడు.

"ఇదిగో అబ్బాయ్ ఇంగ్లీషులో రెచ్చిపోతూ నా టైమ్ వేస్ట్ చేయొద్దు. అసల నీ వాలకం చూస్తుంటే నాతో పరిచయం చేసుకోవడానికే ఫోనొచ్చింది అంటూ వంక పెట్టుకుని వచ్చినట్లు కనిపిస్తున్నావు. వచ్చినప్పట్నుంచీ చూస్తున్నా నీ చూపుకూడా అదోలా ఉంది. వెధవ ఆకలి చూపు నువ్వూ! మర్యాదగా ఇక్కణ్నుంచి వెళ్ళిపో. లేకపోతే అందర్నీ పిలిచి గొడవచేస్తా!" అని మొహం మీదే తలుపేసింది ఆంటీ.

ఆమె వాలకం నందీష్‌లో ఆశ్చర్యాన్ని రేకెత్తించింది. "కొంపముంచి ఈ మధ్యకాలంలో ఏ మ్మాయన కానీ ఊరపిచ్చుక లేహ్యం తిని ఈమెను ఒకటే వేధించుకు తింటున్నాడో ఏమో లేకపోతే ఆమె పాపం అలా ఉన్మాది ఎందుకవుతుందీ?" అనుకున్నాడు జాలిగా.

నందీష్ ఆఫీసు పని మీద హైదరాబాద్ వచ్చి అక్కడే ఉంటున్న వాళ్ళ అక్కయ్య వాళ్ళింటికి వచ్చాడు చూసి వెళ్దామని. వచ్చిన రెండోరోజు ప్రొద్దున్నే తిరిగి ప్రయాణమవబోతుంటే "ఈ ఒక్క రోజు కూడా ఉండరా. రాకరాక వచ్చావ్" అంటూ అక్కయ్య బలవంతం చేస్తే "ఇక్కడ నాకు బోర్ కొడుతుంది. పోనీ నీకు కూతుర్లు కూడా లేరు. ఉండుంటే ఎంచక్కా నువ్వు వెళ్ళమన్నా వెళ్ళుండేవాణ్ణి కాదు. ఇద్దరూ మొగ బడుద్దాయిల్నే కనేశావ్. సరే ఇంతగా అడుగుతున్నావ్ కాబట్టి సాయంత్రం దాకా ఉంటాన్లే" అని మాటిచ్చాడు.





# సెన్సార్ బోర్డును ఊడ్చివేయాలి



'నేషనల్ సెంటర్ ఆఫ్ ఫిలిమ్స్ ఫర్ చిల్డ్రన్' అధ్యక్షురాలిగా రాణిస్తున్న జయాబచ్చన్‌కు అకస్మాత్తుగా జ్ఞానోదయమై ఫిలిమ్ సెన్సార్ బోర్డును నామరూపాలు లేకుండా చేయాలని శపథం పట్టింది. 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్'ను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ఎక్కు పెట్టింది. వార్తా పత్రికల మీద సెన్సార్ షిప్ లేనప్పుడు సినిమాల మీద మాత్రం సెన్సారింగ్ ఉండటంలో ఏమాత్రం న్యాయం లేదని, అలా ఉండటం ద్వంద్వ ప్రమాణాలనే సూచిస్తుందని జయాబచ్చన్ ఎలుగెత్తి గోల పెడుతోంది.

అశ్లీల, అసభ్యకర చిత్రీకరణలను సెన్సార్ షిప్ ఏ విధంగానూ తొలగించలేదు, ప్రజలకు సరైన విద్యాగంధం ఉంటే చాలునని కూడా జయ ఖచ్చితమైన అభిప్రాయం వెలిబుచ్చింది. మరి 'ఛోలీకే పీఛే క్యాహై' వంటి హిందీ చిత్రాలలోని పాటల విషయం ఏమిటి? ఆ పాట మీద ప్రసార సాధనాలన్నీ విపరీత ప్రచారం చేయకుండా, ప్రజలకే అంగీకార, తిరస్కారాల విషయమై నిర్ణయాధికారాన్ని వదిలివేస్తే బావుండేదని జయ అన్నది. *గురివింద గింజ తన నలుపును మాత్రం ఎరగదట!*



## అదీ సంగతి

ఓరేయ్ రాము... అశోకుడు చెట్లు నాటించి, చెరువులు త్రవ్వించేడు ఎందుకని? టీచర్ ప్రశ్నించాడు.

ఎందుకేమిటి సార్... చెరువుల్లో స్నానమాడుతుంటే చెట్లచాటున ఉండి తొంగి చూడటానికి... జవాబిచ్చాడు రాము.

యం.డి. ముతహార్, ఖమ్మం

ఇంతలో "ఒరేయ్ ఇప్పుడే ప్రక్క వీధిలో తెల్సిన వాళ్ళింటికి పేరంటానికెళ్ళొస్తా" అంటూ అక్కయ్య వెళ్ళింది బయటకు.

ఒక్కడే మిగిలిపోయి క్యాసెట్స్ రాక్‌లోంచి 'బిల్ బోర్డ్స్' తీసుకుని రికార్డర్‌లో ప్లే చేసి వింటుండగా అలా ఓ ఫోన్ రావడం 'మీ ఎదురింటి ఎల్ బై సిక్స్ క్వార్టర్ విజయా ఆంటీని పిలవ'మని అడగటం పోనీ లేమ్మని అదీ 'ఆంటీ' అంటున్నాడు కాబట్టి ఎటూ ఆంటీని ఓ లుక్కేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో 'హెల్పింగ్ నేచర్' అన్నముద్దు పేరుతో వెళ్ళి పిలవబోతే ఆమేమో అలా వింతగా ప్రవర్తించింది.

"లాభం లేదు ఇది ఊరపిచ్చుక లేహ్యం కేసే" అని మరోసారి అనుకుని తిరిగి ఇంట్లోకొచ్చేసి "బిల్ బోర్డ్" మ్యూజిక్ వినసాగాడు సందీప్.

మరలా ఫోన్ మ్రోగింది. సందీప్ తీశాడు. "హలో! మీ ఇంటెదురు విజయా ఆంటీని ఓసారి పిలుస్తారా!"

ఇందాకటి వ్యక్తే. సేమ్ కాల్! ఏం సమాధానం చెప్పాలో తోచక "సారీ! రాంగ్ నంబర్" అని పెట్టేశాడు సందీప్.

తిరిగి మ్యూజిక్ ఎంజాయ్ చేయసాగాడు కళ్ళు మూసుకుని. మూసుకున్న కళ్ళ వెనక ఆంటీ... విజయా ఆంటీ ప్రత్యక్ష మైంది.

"వరెవ్వా! విజయా ఆంటీ" అనుకున్నాడు సందీప్. ఆమె ఫ్రేక్చర్ కళ్ళముందు ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అరే ఆశ్చర్యం! 'ఎక్కడ ఫోన్' అంటూ ఆంటీయే వచ్చింది. 'వారెవ్వా ఏమి ఫేసు అచ్చం హీరోయిన్ లాగుంది బాసు' అవును సినిమా హీరోయిన్ లానే ఉంది.

పల్చటి తెల్లచీర అదేకలరు జాకెట్టు ఆ పల్చటి జాకెట్టు దాచలేక పోతున్న సరువాలు. ఆ సరువాలు పలకరిస్తున్నట్లున్నాయి. నిద్రలేపు తున్నట్లున్నాయి. ఆ పల్చటి చీర మాటు ఒంపులు సొంపులు రెచ్చగొడ్తున్నట్లున్నాయి. "ఇక నన్ను నియంత్రించుకోవటం నావల్ల కాదు" అనుకుని అమాంతం ఆమెను కౌగిలించుకున్నాడు. ముఖం మీద ఎత్తు గుండెల మీద ముద్దులు గుమ్మరించాడు. ఆమె ఒళ్ళంతా తడుముతున్నాడు. చీరను పట్టి లాగేశాడు. ఆమె శరీరంలోని అణువణువునూ నగ్నంచేయడానికి ఆయత్తమవుతున్నాడు. ఆంటీ మాత్రం అభ్యంతరం చెప్పడం లేదు. అతన్ని హత్తుకుని కౌగిలిని మరింత దృఢం చేస్తోంది. అతని చేష్టలకు మెలి దిరిగిపోతోంది. అతను ఆశగా ఆవేశంగా ఆవిర్లు విడుస్తూ ఆమెను...

కాలింగ్ బెల్ మ్రోగింది. అతను ఉలిక్కి పడ్డాడు. అంటే ఇప్పటి వరకూ తను ఆంటీతో ఆ సన్నివేశాన్ని అలా ఊహించు కున్నానని అర్థమయ్యే సరికి కొద్ది క్షణాలు పట్టింది. తనలో తనే నవ్వుకుంటూ వెళ్ళి తలుపు తీశాడు.

ఎదురుగా అక్క. పేరంటం నుంచి తిరిగొచ్చిన ఆవిడ ప్యాకెట్ లోంచి కోవా తీసి తమ్ముడికిచ్చింది. అప్పుడు సందీప్‌కు అక్కయ్యను అడగాలని పించింది ఎదురింటి కోవా గూర్చి కథా కమామిషేమిటే అక్కా అని. అలా అడిగితే ఎక్కడ అక్క అపార్థం చేసుకుని అమ్మా నాన్నలకు తమ్ముడికి త్వరలో పెండ్లి చేసెయ్యండి అని టెలిగ్రాం కొడ్తుందో నన్న భయంతో అలా అడగటం మానేశాడు.

అక్కయ్యతో ఆ మాటా ఈ మాటా మాట్లాడా డన్న మాటేకానీ, మధ్యాహ్నం బావ గారితో లంచ్ చేశాడనేకానీ, సాయంత్రం స్కూల్ నుంచి వచ్చిన మేనల్లుళ్ళతో సరదాగా కొంత సేపు ఆడుకున్నాడనే కానీ సందీప్ ఎదురింటి విజయా ఆంటీతో జరిగిన వింత సంభా షణ గూర్చి ఆలోచిస్తూనే ఉన్నాడు అయినా వాటి తాలూకు సందిగ్ధాలు అలా సందిగ్ధాలుగానే మిగిలిపోయాయి.

టైమ్ చూసుకున్నాడు సందీప్. సాయంత్రం ఆరు దాటుతోంది. ఇక తిరుగు ప్రయాణానికి బయలు దేరాడు.



## పాపం

"డాక్టర్ డాడీ మూడు టికెట్లు తీసుకో" అన్నాడు కొడుకు తండ్రితో.

"ఎందుకురా? మనమిద్దరమేగా" అన్నాడు తండ్రి.

"పాపం! టికెట్... టికెట్ అని అరుస్తాడుగా ఒకాయన, ఆయనకిద్దామని ఒకటి.

ప్రమీరా, హైదరాబాదు

అలా బయట కొచ్చి గేటు దాటాడో లేదో విన బడిందా మాట ఎదురింటి క్వార్టర్ ఎల్ బై సిక్స్ నుంచి.

"ఆంటీ మీకు ఫోనొచ్చింది" ఓ జీన్స్ ప్యాంటు కుర్రోడు అంటున్నాడు విజయా ఆంటీతో.

"లోకలా ఎస్టీడీయా?" అడిగింది ఆంటీ.

"ఎస్టీడియే" చెప్పాడా యువకుడు.

"ఫోన్ ఎక్కడుంది?"

"ఆనంద్ భవన్‌లో"

"ఫోన్ ఎప్పుడొస్తుంది?"

"మరో నాలుగ్గంటల తర్వాత"

అలాగే అక్కడే రోడ్డుమీద నిల్చొని ఆ సంభాషణ వింటున్న సందీష్ బుర్ర మరోసారి తిరిగిపోయింది. ఆ వీధి చివర కాపుకాసి స్కూటర్ మీదొస్తున్న జీన్ ప్యాంటు కుర్రోణ్ణి ఆపి నిలదీశాడు... "ఇందాక మీరు క్వార్టర్ నెంబర్ ఎల్ బై సిక్స్ ఆంటీతో ఆంటీ మీకు ఫోనొచ్చింది అవగానే లోకలా ఎస్టీడియా అని ఇంకా ఏవేవో అర్థంకాని క్రాస్‌వర్డ్ పజిల్ ప్రశ్నలతో మాట్లాడుకున్నారు. ఇంతకీ కథేమిటి" అంటూ!

"ఇంతకీ మీరు పోలీస్ డిపార్ట్‌మెంట్ కాదు కదా" అనుమానంగా అడిగాడు ఆ కుర్రాడు.

"నో నో... మీకాభయం అక్కర్లేదు" అని తనని తాను ఇంట్రడ్యూస్ చేసుకున్నాడు సందీష్. అంతేగాక ఉదయం జరిగిన సంఘటన కూడా వివరించి చెప్పాడు.

విన్న తర్వాత ఆ కుర్రోడు పడీ పడీ నవ్వాడు.

"మరేం లేదు ఆ క్వార్టర్ ఎల్ బై సిక్స్ అంటే హౌస్ ఫర్ సెక్స్ అన్నమాట. అర్థమైందా... అంటే ఆ విజయా ఆంటీ ఓ పబ్లిక్ టెలిఫోన్ బూత్ అన్న మాట. అర్థమైందా. అదే ఓ జజ్జనకా అన్న మాట. అర్థమైందా... అంటే చమక్ చమక్ పాయల్ బాజే అన్నమాట. ఇప్పుడర్థమైపోయి ఉండాలి. ఆ విజయా ఆంటీ వాళ్ళ హస్‌బెండ్ ఈ మధ్యనే గల్ఫ్ వెళ్ళాడు. ఈమేమో ఇక్కడ వ్యాపారం మొదలెట్టింది. ఇంటి చుట్టు పక్కల వాళ్ళకు అనుమానం రాకుండా ఉండడం కోసం అలా కోడ్ పెట్టింది... 'ఆంటీ మీకు ఫోనొచ్చింది' అని అంటే ఆంటీ మీకోసం ప్యాసింజర్ వచ్చాడూ అని దాని అర్థం. ఈ కోడ్ తెల్సింది మా బ్యాచ్‌కు మాత్రమే. అలాగే 'లోకలా ఎస్టీడియా' అంటుంది. అంటే రూమ్‌లోనా హోటల్లోనా అని అర్థం. తర్వాత ఫోన్ ఎప్పుడొస్తుందీ అని అడుగుతుంది. అంటే టైమ్ ఎన్నింటికి రావాలో చెప్పాలి. మీ మాటల్లో మీరు మా బ్యాచ్ కాదని తెల్సుకుంది. అందుకే నిజంగానే ఫోన్ వచ్చినా అర్థం చేసుకోలేక నిర్లక్ష్యం చేసింది" వివరంగా చెప్పాడు ఆ జీన్సు ప్యాంటు కుర్రోడు.

అంతా విన్నాక సందీష్ ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఫీలయ్యాడు. "మీరేమీ అనుకోనంటే నాదొక




"తల దువ్వినప్పుడల్లా జుట్టు ఊడిపోతోంది. నీ సలహా ఏమిటి" అడిగాడు రాజు కేశవరావుని.

"దువ్వు కోవడం మానేయ్" చెప్పాడు కేశవరావు.

టి. నాగేశ్వరరావు, (గుంటూరు)

రిక్వెస్ట్" అని చెప్పాడు నవ్వుతూ అతన్ని ఆ కుర్రోడు ఆహ్వానించాడు.

సందీష్ అతని స్కూటర్ వెనుక ఎక్కి కూర్చున్నాడు.

ఆ రోజు రాత్రి పదిగంటల తర్వాత హోటల్ ఆనంద్ భవన్‌లో రూమ్ నెంబర్ నైన్‌లో ఫోమ్ బెడ్ మీద గిర్రున తిరుగుతున్న ఫ్యాన్ క్రింద విరజాజిపువ్వులా గుబాళిస్తోన్న విజయా ఆంటీని బ్రహ్మచారి సందీష్ ఆక్రమించేశాడు పూర్తిగా. ఆక్రమించి ఆస్వాదించ సాగాడు. ఆమె హొయల్ని ఆమె సోయగాల్ని!

ఆ ఆస్వాదన మూలంగా ఆమె చీర నలిగిపోయింది. బొట్టు చెదిరిపోయింది. కాటుక కరిగిపోయింది. పూలమాల రాలిపోయింది. ఆంటీ కదిలిపోయింది. తన్మయత్వంతో మెలితిరిగిపోయింది. ఈ తతంగానికి ఆ గదిలోని ప్రతి వస్తువూ సాక్ష్యమే.

వీటన్నింటి సాక్ష్యంతో సమక్షంలో విజయా ఆంటీతో సందీష్ ఆ రాత్రంతా ఫోన్... మాట్లాడుతూ మాట్లాడుతూ అప్పటి వరకు భద్రంగా కాపాడుకొచ్చిన తన బ్రహ్మచర్యాన్ని డయల్ టోన్‌లో వదిలేశాడు. ○




"పెళ్ళప్పుడు ఆకాశంలో అరుంధతి నక్షత్రం కన్పించకపోతే ఏంచేస్తారు? పురోహితుణ్ణి అడిగాడు రామయ్య.

"ఆడవాళ్ళలో ఆ పేరుగలామెను చూపిస్తే సరిపోతుంది చెప్పాడు."

ఎస్. సీతారత్నం, దమ్మపేట

